# కర్మాతీతస్థితి యొక్క గుర్తులు.... 18-1-87

బంధన్ముక్తులుగా తయారుచేసే, స్నేహ సాగరుడైన బాప్‌దాదా గీతా పాఠశాలలకు నిమిత్తమైన సేవాధారి పిల్లల సన్ముఖంలో మాట్లాడుతున్నారు -

ఈరోజు అవ్యక్త బాప్‌దాదా తన యొక్క " అవ్యక్తస్థితిభవ" అనే వరదాని పిల్లలను మరియు అవ్యక్త ఫరిస్తాలను కలుకోవడానికి వచ్చారు. ఈ అవ్యక్తకలయిక మొత్తం కల్పంలో ఈ సంగమయుగంలోనే జరుగుతుంది. సత్యయుగంలో దేవతల కలయిక ఉంటుంది కానీ ఫరిస్తాల కలయిక, అవ్యక్త కలయిక ఈ సమయంలోనే ఉంటుంది. నిరాకారుడైన బాబా కూడా అవ్యక్తబ్రహ్మ ద్వారా కలుసుకుంటారు. నిరాకారునికి కూడా ఈ అవ్యక్త ఫరిస్తాలసభ చాలా ప్రియమనిపిస్తుంది అందువలనే తన ధామాన్ని వదలి ఆకారి లేదా సాకారి ప్రపంచంలోకి కలుసుకోవడానికి వచ్చారు. ఫరిస్తా పిల్లల యొక్క స్నేహమనే ఆకర్షణతో బాబా కూడా రూపం, వేషం మార్చి పిల్లల ప్రపంచంలోకి రావల్సివస్తుంది. ఈ సంగమయుగం బాబా మరియు పిల్లల యొక్క అతి ప్రియమైన మరియు అతీతమైన ప్రపంచం. స్నేహమనేది అన్నిటికంటే ఎక్కువ ఆకర్షించేశక్తి. బంధనముక్తుడైన పరమాత్మని, శరీరం నుండి ముక్తుడైన బాబాని కూడా స్నేహం యొక్క బంధనలో బంధిస్తున్నారు, అశరీరీని కూడా అద్దె శరీరధారిగా చేస్తున్నారు. ఇదే పిల్లల స్నేహం యొక్క ప్రత్యక్షఋజువు.

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లల స్నేహం యొక్క ధారలు స్నేహసాగరంలో ఇమిడిపోయే రోజు. పిల్లలు అంటారు -" మేము బాప్‌దాదాని కలుసుకోవడానికి వచ్చాము అని". పిల్లలు బాబాని కలుసుకోవడానికి వచ్చారా లేదా పిల్లలని కలుసుకోవడానికి బాబా వచ్చారా? లేదా ఇద్దరూ మధువనంలో కలుసుకోవడానికి వచ్చారా? పిల్లలు స్నేహసాగరంలో లీనం అవ్వడానికి వచ్చారా లేక సాగరుడు గంగల్లో స్నానం చేయటానికి వచ్చారా? పిల్లలైతే ఒకే సాగరంలో స్నానం చేయటానికి వచ్చారు కానీ బాబా వేల గంగలలో స్నానం చేయటానికి వస్తారు. అందువలన గంగలు మరియు సాగరుని యొక్క మేళా విచిత్రమైన మేళా. స్నేహసాగరంలో ఇమిడిపోయి సాగరుని సమానంగా అవుతున్నారు. ఈరోజుని బాబా సమానంగా అయ్యే స్మృతిదినోత్సవం అంటే సమర్ధదినోత్సవం అని అంటారు. ఎందుకు? ఈరోజు బ్రహ్మబాబా బాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయిన స్మృతిచిహ్నం యొక్క రోజు. బ్రహ్మ పిల్లవాని నుండి తండ్రి అంటే బ్రహ్మ పిల్లవాడు కూడా మరియు తండ్రి కూడా! . ఈరోజు బ్రహ్మ పిల్లవాని రూపంలో సుపుత్రునిగా అయ్యే ఋజువు ఇచ్చారు, స్నేహస్వరూపంగా, సమానంగా అయ్యే ఋజువు ఇచ్చారు. అతి ప్రియం మరియు అతీతంగా అయ్యే ఋజువు ఇచ్చారు, బాబా సమానంగా కర్మాతీతంగా అంటే కర్మ బంధనాలనుండి ముక్తిగా, అతీతంగా అయ్యే ఋజువు ఇచ్చారు, కల్పమంతా కర్మలఖాతా నుండి ముక్తి అయ్యే ఋజువు ఇచ్చారు. సేవా స్నేహం తప్ప ఇంకే బంధన లేదు. సేవలో కూడా సేవ యొక్క బంధనలో బంధిచబడే సేవాధారి కాదు. ఎందుకంటే సేవలో కూడా కొందరు బంధనయుక్తులుగా (బంధనలో బంధించబడి) అయ్యి సేవ చేస్తారు కొందరు బంధన్ముక్తులుగా (బంధన నుండి ముక్తులుగా) అయ్యి సేవ చేస్తారు. బ్రహ్మబాబా కూడా సేవాధారియే కానీ సేవలో హద్దు యొక్క రాయల్ కోరికలు సేవలో కూడా కర్మలఖాతా యొక్క బంధనలో బంధిస్తాయి కానీ సత్యమైన సేవాధారులు ఈ కర్మలఖాతా నుండి కూడా

Created by Universal Document Converter

ముక్తులుగా ఉంటారు. దీనినే కర్మాతీతస్థితి అని అంటారు. దేహబంధన, దేహసంబంధాల బంధన ఇవి ఎలా అయితే బంధనాలో అదేవిధంగా సేవలో స్వార్థం అనేది కూడా బంధన, ఈ బంధన కూడా కర్మాతీతంగా అవ్వటంలో విఘ్నం వేస్తుంది.కర్మాతీతంగా అవ్వటం అంటే ఈ రాయల్ కర్మలఖాతా నుండి కూడా ముక్తి అవ్వాలి.

ఎక్కువమంది గీతాపాఠశాలలకు నిమిత్తమైన సేవాధారులు వచ్చారు కదా! సేవ అంటే ఇతరులని కూడా ముక్తులుగా చేయటం. ఇతరులని ముక్తులుగా చేస్తూ స్వయం బంధనలో బంధించబడటం లేదు కదా? నష్టోమోహులుగా అవ్వటానికి బదులు అంటే లౌకిక పిల్లలపై మోహాన్ని త్యాగం చేసి అలౌకిక విద్యార్థులపై మోహం పెట్టుకోవటం లేదు కదా? వీరు చాలా మంచివారు, చాలా మంచివారు అని. ఇలా మంచివారు,మంచివారు అని అనుకుంటూ వీళ్ళు నా వాళ్ళు అనే బంధనలో బంధించబడటం లేదు కదా? బంగారు సంకెళ్ళు ఇష్టమనిపించటం లేదు కదా? ఈరోజుని నాది,నాది అనే దాని నుండి ముక్తులుగా అంటే కర్మాతీతంగా అయ్యే రోజుగా జరుపుకోండి. ఇదే స్నేహానికి రుజువు. కర్మాతీతంగా అవ్వాలనే లక్ష్యం అందరికీ మంచిగా ఉంది. ఇప్పుడు ఎంత వరకు కర్మబంధనాల నుండి అతీతంగా అయ్యాను? అనేది పరిశీలన చేసుకోండి. మొదటి విషయం – లౌకికం మరియు అలౌకికంలో, కర్మ మరియు సంబంధం రెండింటిలో స్వార్థభావం నుండి ముక్తులుగా అవ్వాలి. రెండవ విషయం – వెనుకటి జన్మల కర్మలఖాతా లేదా వర్తమాన పురుషార్థం యొక్క బలహీనత కారణంగా ఏ రకమైన వ్యర్థ స్వభావ, సంస్కారాలకు వశం అవ్వటం నుండి ముక్తిగా అయ్యానా? ఎప్పుడైనా ఏదైనా బలహీన స్వభావ, సంస్కారాలు లేదా వెనుకటి స్వభావ,సంస్కారాలు వశీభూతం చేస్తున్నాయి అంటే బంధనయుక్తులుగా ఉన్నట్లు అంటే బంధన ముక్తులుగా కాలేదు. చేయాలనుకోవటం లేదు కానీ స్వభావ, సంస్కారాలు చేయిస్తున్నాయి అని ఆలోచించకండి. ఇది కూడా బంధనముక్త స్థితికి గుర్తు కాదు, బంధనయుక్త స్థితికి గుర్తు. మరొక విషయం – ఏదైనా సేవ యొక్క , సంఘటన యొక్క, ప్రకృతి యొక్క పరిస్థితి స్వస్థితిని అంటే శ్రేష్టస్థితిని అలజడి చేస్తుంది అంటే ఇది కూడా బంధనముక్త స్థితి కాదు.ఈ బంధన నుండి కూడా ముక్తి అవ్వాలి. మరొక విషయం – పాత ప్రపంచంలో, పాత అంతిమ శరీరం యొక్క ఏ రకమైన వ్యాధి మీ శ్రేష్టస్థితిని అలజడిలోకి తీసుకువచ్చినా కానీ దాని నుండి కూడా ముక్తి అవ్వాలి. ఒకటి, వ్యాధి రావటం, మరొకటి, వ్యాధి చలింపచేయటం.వ్యాధి రావటం అనేది జరుగుతుంది కానీ చలించటం అనేది బంధనముక్త స్థితికి గుర్తు. స్వచింతన, జ్ఞానచింతన, శుభచింతకులుగా అయ్యే చింతనకు బదులు శరీర వ్యాధి యొక్క చింతన చేయటం నుండి కూడా ముక్తి అవ్వాలి. ఎందుకంటే ఎక్కువగా ప్రకృతి (శరీరం) యొక్క చింతన కూడా చింత రూపంలోకి మారిపోతుంది. దీని నుండి కూడా ముక్తి అవ్వటాన్నే కర్మాతీతస్థితి అంటారు. ఈ అన్ని బంధనాలను వదలడమే కర్మాతీతస్థితికి గుర్తు. బ్రహ్మాబాబా ఈ అన్ని బంధనాల నుండి ముక్తి అయ్యి కర్మాతీతస్థితిని పొందారు. కనుక ఈరోజు బ్రహ్మాబాబా సమానంగా కర్మాతీతంగా అయ్యే రోజు. ఈరోజు యొక్క గొప్పతనం అర్థమైందా! మంచిది.

ఈరోజు విశేషంగా సేవాధారులు అంటే పుణ్యాత్మలుగా అయ్యేవారి సభ. గీతాపాఠశాల తెరవటం అంటే పుణ్యాత్మగా అవ్వటం. అన్నింటికంటే పెద్ద పుణ్యం – ప్రతి ఆత్మని సదాకాలికంగా అంటే అనేక జన్మలకు పాపాల నుండి ముక్తి చేయటం. ఇదే పుణ్యం. గీతాపాఠశాల అనే పేరు

Created by Universal Document Converter

చాలా బావుంది. కనుక గీతాపాఠశాల వారు అంటే స్వయం గీతాపాఠాన్ని చదువుకునేవారు మరియు చదివించేవారు. గీతాజ్ఞానం యొక్క మొదటి పాఠం – అశరీరీ ఆత్మగా అవ్వండి మరియు అంతిమ పాఠం – నష్టోమోహా, స్మృతిస్వరూపంగా అవ్వండి. కనుక మొదటి పాఠం అనేది విధి మరియు అంతిమ పాఠం విధి ద్వారా సిద్ధిని పొందటం. గీతాపాఠశాల వారు ప్రతి సమయం ఈ పాఠం చదువుకుంటున్నారా లేదా కేవలం మురళియే వినిపిస్తున్నారా? ఎందుకంటే సత్యమైన గీతాపాఠశాల యొక్క విధి ఏమిటంటే – మొదట స్వయం చదువుకోవటం అంటే తయారవ్వటం మరియు ఇతరులకు నిమిత్తంగా అయ్యి చదివించటం. గీతాపాఠశాలల వారందరు ఈ విధితో సేవ చేస్తున్నారా? ఎందుకంటే మీరందరు ఈ విశ్వం ముందు పరమాత్మ చదువుకి ఉదాహరణ. ఉదాహరణకి గొప్పతనం ఉంటుంది. ఉదాహరణ అనేది అనేకాత్మలకు ఆవిధంగా తయారయ్యేటందుకు ప్రేరణ ఇస్తుంది. గీతాపాఠశాల వారిపై చాలా పెద్ద బాధ్యత ఉంది. ఒకవేళ కొద్దిగా అయినా ఉదాహరణగా అవ్వటంలో లోపం ఉంటే అనేకాత్మల భాగ్యం తయారుచేయడానికి బదులు భాగ్యం నుండి వంచితం చేయడానికి కూడా నిమిత్తం అవుతారు. ఎందుకంటే చూసేవారు మరియు వినేవారు సాకారరూపంలో నిమిత్తాత్మలైన మిమ్మల్నే చూస్తారు.బాబా అయితే గుప్తం కదా! మీ శ్రేష్టకర్మలను చూసి అనేకాత్మలు శ్రేష్టకర్మల భాగ్యరేఖను శ్రేష్టంగా తయారుచేసుకునే శ్రేష్టకర్మను సదా చేసి చూపించండి. 1. స్వయాన్ని ఉదాహరణగా భావించాలి మరియు 2. సదా మీ గుర్తుని స్మృతిలో ఉంచుకోవాలి. గీతాపాఠశాలకు గుర్తు ఏమిటో తెలుసా? కమలపుష్పం. బాప్‌దాదా చెప్పారు కదా, కమలంగా అవ్వండి మరియు అమలు చేయండి అని. కమలంగా అయ్యే సాధనమే, అమలు చేయటం. ఒకవేళ అమలు చేయకపోతే కమలంగా కాలేరు. అందువలన సాంపిల్ (ఉదాహరణ) మరియు సింబల్ అంటే కమలపుష్పం యొక్క గుర్తు రెండింటిని సదా బుద్ధిలో ఉంచుకోండి. సేవ ఎంతగా వృద్ధి అవుతున్నా కానీ సేవ చేస్తూ అతీతంగా అయ్యి ప్రియంగా అవ్వాలి. కేవలం ప్రియంగా అవ్వటం కాదు, అతీతంగా అయ్యి ప్రియంగా అవ్వాలి. ఎందుకంటే సేవపై ప్రేమ అనేది మంచిదే కానీ ప్రేమ తగుల్పాటుగా మారకూడదు. దీనినే అతీతంగా అయ్యి ప్రియంగా అవ్వటం అంటారు. సేవకు నిమిత్తంగా అయ్యారు, మంచిదే, పుణ్యాత్మ అనే బిరుదు అయితే లభించేసింది, అందువలనే విశేష ఆహ్వానం లభించింది ఎందుకంటే పుణ్య కర్మ చేసారు. ఇప్పుడిక ముందు సిద్ధి యొక్క పాఠం ఏదైతే చదివించారో ఆ సిద్ధి ద్వారా వృద్ధి పొందుతూ ఉండాలి. ఇక ముందు ఏమి చేయాలో అర్ధమైందా?

అందరు ఒక విషయం యొక్క నిరీక్షణలో ఉన్నారు, అది ఏమిటి? (ఫలితం చెప్పాలి) ఫలితం మీరు చెప్తారా లేదా బాబా చెప్పాలా? బాప్‌దాదా ఏమి చెప్పారు, ఫలితం తీసుకుంటాను అన్నారా లేదా ఇస్తాను అన్నారా? డ్రామా ప్లానానుసారంగా ఎవరు, ఎలా నడిచినా కానీ మంచిదనే అంటారు. అందరు లక్ష్యం అయితే బాగా పెట్టుకున్నారు, కర్మలో లక్షణాలను శక్తిననుసరించి చూపించారు. చాలా సమయం యొక్క వరదానాన్ని నెంబర్‌వారీగా ధారణ కూడా చేసారు మరియు ఇప్పుడు కూడా ఏ వరదానాన్ని పొందారో ఆ వరదానమూర్తి అయ్యి బాబా సమానంగా వరదాతగా అవుతూ ఉండాలి.ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? వరదానం అయితే లభించింది, ఇప్పుడు ఈ సంవత్సరం చాలా సమయం బంధనముక్తులుగా అంటే బాబా సమానంగా కర్మాతీతస్థితి యొక్క విశేష అభ్యాసం చేస్తూ ప్రపంచానికి అతీతస్థితి మరియు ప్రియమైన స్థితి అనుభవం

Created by Universal Document Converter

చేయించండి..అప్పుడప్పుడు అనుభవం చేయించే ఈ విధిని మార్చి చాలా సమయం యొక్క అనుభూతులను ప్రత్యక్ష స్వరూపంలో చూపించండి. చాలా సమయం ప్రాప్తి యొక్క వరదానానికి ప్రత్యక్షఫలంగా చాలా సమయం అచంచలమైన, స్థిరమైన, నిర్విఘ్న, నిర్బంధ, నిర్వికల్ప, నిర్వికర్మ, అంటే నిరాకారి, నిర్వికారి, నిరహంకారి స్థితిని విశ్వం ముందు ప్రత్యక్షరూపంలో తీసుకురండి. దీనినే బాబా సమానంగా అవ్వటం అంటారు.

ఫలితంలో మొదట స్వయంతో ఎంత సంతుష్టంగా ఉన్నాను? అనేది చూసుకోండి. ఎందుకంటే 1.స్వయం యొక్క సంతుష్టత 2.బ్రాహ్మణ పరివారం యొక్క సంతుష్టత 3.బాబా యొక్క సంతుష్టత. మూడింటి ఫలితంలో ఇప్పుడింకా మార్కులు తీసుకోవాలి. కనుక సంతుష్టంగా అవ్వండి మరియు సంతుష్టం చేయండి. బాబా యొక్క సంతుష్టమణిగా అయ్యి సదా మెరుస్తూ ఉండండి. బాప్‌దాదా పిల్లలకు గౌరవాన్ని కాపాడాలనుకుంటున్నారు కనుకే రికార్డ్‌ని గుప్తంగా చెప్తున్నారు. తెలివైనవారు అందువలన బాబా సదా సంపన్నస్థితిని చూస్తున్నారు.

అందరు సంతుష్టమణులే కదా? వృద్ధిని చూస్తూ సంతోషంగా ఉండండి. ఆబూ రోడ్ వరకు క్యూ ఉండాలి అని మీరందరు నిరీక్షణలో ఉన్నారు. ఇప్పుడైతే కేవలం హాల్ నిండింది అంతే, ఆ తర్వాత ఏం చేస్తారు? అప్పుడు నిద్రపోతారా లేదా అఖండయోగం చేస్తారా? ఇది కూడా జరగాలి కదా! అందువలనే కొద్దిలోనే రాజీ అయిపోండి. మూడు అడుగుల స్థలానికి బదులు ఒక అడుగు స్థలం దొరికినా రాజీ అయిపోండి. మొదట్లో ఇలా ఉండేది అని ఆలోచించకండి. పరివారం వృద్ధి అవుతున్నారు అనే ఆనందంలో ఉండండి. ఆకాశం మరియు భూమికి అయితే హద్దు అనేది లేదు కదా! పర్వతాలు కూడా చాలా ఉన్నాయి. ఇది కూడా ఉండాలి, ఇది కూడా లభించాలి అని పెద్ద విషయంగా చేసేస్తున్నారు. ఏమి చేయాలి? ఎలా చేయాలి? అని దాదీలు కూడా ఆలోచనలో పడిపోతున్నారు. పగలు ఎండలో నిద్రపోయి, రాత్రి మేల్కొనే రోజులు కూడా వస్తాయి. ప్రజలు అగ్ని వెలిగించుకుని వేడిగా అయ్యి కూర్చుంటారు మరియు మీరు యోగాగ్నిని వెలిగించి కూర్చుంటారు. ఇది ఇష్టమేనా లేదా మంచాలు కావాలా? కూర్చోవడానికి కుర్చీలు కావాలా? ఈ పర్వతాలనే కుర్చీలుగా చేసుకోవాలి. నడుముకి విశ్రాంతి కావాలి కదా, అంతే ఇంకేమీ లేదు. 5 వేల మంది వస్తే కుర్చీలు దిగవలసి వస్తుంది కదా! మరియు క్యూ వచ్చినప్పుడు మంచాలు కూడా వదలవలసి వస్తుంది. ఎవరెడిగా ఉండాలి. ఒకవేళ మంచాలు లభించినా అలాగే అనాలి, క్రింద పడుకోవలసి వచ్చినా అలాగే అనాలి. ఇలా ఆదిలో చాలా అభ్యాసం చేయించారు,15 రోజుల వరకు మందుల దుకాణం మూసేసేవారు, ఉబ్బస వ్యాధితో ఉన్నవారికి కూడా సజ్జలతో చేసిన రొట్టెలు మరియు మజ్జిగ ఇచ్చేవారు కానీ రోగం రాలేదు, అందరు ఆరోగ్యంగా ఉన్నారు. ఇలా ఆదిలో అభ్యాసం చేసి చూపించారు మరలా అంతిమంలో కూడా జరుగుతుంది కదా! ఆలోచించండి, ఉబ్బసం వ్యాధితో ఉన్న వారికి మజ్జిగ ఇస్తే మొదటే భయపడిపోతారు కానీ ఆశీర్వాదమనే మందు వెంట ఉన్న కారణంగా మనోరంజనంగా అయిపోతుంది. పరిక్షగా అనిపించదు, కష్టమనిపించదు, త్యాగం అనిపించదు, మనోరంజనంగా అనిపిస్తుంది.దీనికి అందరు తయారుగా ఉన్నారా లేదా ఏర్పాట్లు చేసేవారి దగ్గరికి టీచర్స్ జాబితా తయారుచేసి తీసుకువెళ్తారా? అందువలనే పిలవటం లేదు కదా! సమయం వచ్చినప్పుడు సాధనాలకు అతీతంగా సాధన యొక్క సిద్ధి స్వరూపాన్ని అనుభవం చేయిస్తారు. ఆత్మికసేన

Created by Universal Document Converter

కదా! సేన యొక్క పాత్రను కూడా అభినయించాలి. ఇప్పుడైతే స్నేహ పరివారం, మన ఇల్లు ఈ అనుభవం చేసుకుంటున్నారు కానీ సమయానికి ఆత్మికసేనగా అయ్యి ఏ సమయం వచ్చినా దానిని స్నేహంతో దాటాలి. ఇది కూడా సైన్యం యొక్క విశేషత.

**సర్వ స్నేహి ఆత్మలకు, సదా సమీపంగా ఉండే ఆత్మలకు, సదా బంధనముక్తులుగా, కర్మాతీతస్థితిని చాలా సమయం యొక్క అనుభవం చేసుకునే విశేషాత్మలకు, హృదయసింహాసనాధికారి, సంతుష్టమణులకు బాప్‌దాదా యొక్క అవ్యక్తస్థితి భవ యొక్క వరదానంతో పాటు ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ మరియు గుడ్‌నైట్.**

## స్వరాజ్యాధికారియే విశ్వరాజ్యాధికారి.....21-1-87

**రాజులకి రాజుగా తయారుచేసేటువంటి భాగ్యవిధాత భగవంతుడు స్వరాజ్యాధికారి అయ్యేటందుకు చాలా సమయం నుండి అభ్యాసం చేస్తున్న పిల్లలతో మాట్లాడుతున్నారు:-**

ఈరోజు భాగ్యవిధాత తండ్రి తన యొక్క సర్వశ్రేష్ట భాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు. బాప్‌దాదా ఎదురుగా ఇప్పుడు కేవలం ఈ సంఘటనే కాదు కానీ నలువైపుల ఉన్న భాగ్యవంతులైన పిల్లలందరూ ఎదురుగా ఉన్నారు. దేశంలో ఉన్నా, విదేశంలో ఏ మూల ఉన్నా కానీ అనంతమైన తండ్రి తన యొక్క అనంతమైన పిల్లలను చూస్తున్నారు. ఈ సాకార వతనంలో స్థానం యొక్క హద్దు వస్తుంది కానీ (బేహద్) అనంతమైన బాబా యొక్క దృష్టి యొక్క సృష్టి అనంతమైనది. బాబా యొక్క దృష్టిలో సర్వబ్రాహ్మణాత్మల సృష్టి నిండి ఉంది. కనుక ఆ దృష్టి యొక్క సృష్టిలో అందరు సన్ముఖంగా ఉన్నారు. భాగ్యవంతులైన పిల్లలను చూసి భాగ్యవిధాత భగవంతుడు సంతోషిస్తున్నారు. ఎలా అయితే పిల్లలు బాబాని చూసి సంతోషిస్తున్నారో అదేవిధంగా బాబా కూడా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. అనంతమైన తండ్రికి పిల్లలని చూసి ఆత్మిక సంతోషం మరియు గర్వంగా కూడా ఉంది - నా ఒక్కొక్క బిడ్డ ఈ విశ్వం ముందు విశేషాత్మల జాబితాలో ఉన్నారు అని. 16,000 మాలలో చివరిమణి అయినా కానీ బాబా దగ్గరికి రావటం ద్వారా, బాబా వారిగా అవ్వటం ద్వారా విశ్వం ముందు విశేషాత్మ. అందువలనే జ్ఞానం యొక్క విస్తారం తెలుసుకోలేక పోయినా లేదా వినిపించలేకపోయినా కానీ "బాబా" అనే మాట మనస్సుతో అంగీకరించి, మనస్సుతో ఇతరులకి చెప్పటం ద్వారా విశేషాత్మగా అయిపోయారు మరియు విశ్వం ముందు మహానాత్మ రూపంలో మహిమా యోగ్యంగా అయిపోయారు. ఇంత శ్రేష్టమైన మరియు సహజభాగ్యం గురించి తెలుసుకుంటున్నారా? ఎందుకంటే "బాబా" అనే మాటే తాళంచెవి. దేనికి తాళంచెవి? సర్వ ఖజానాలకు మరియు శ్రేష్ట భాగ్యానికి తాళంచెవి. తాళంచెవి లభిస్తే కనుక భాగ్యం మరియు ఖజానా తప్పకుండా లభిస్తుంది. కనుక మాతలు మరియు పాండవులు అందరూ తాళంచెవిని పొందే అధికారి అయ్యారా? తాళంచెవి ఉపయోగించటం వస్తుందా లేదా అప్పుడప్పుడు ఉపయోగించటం రావటం లేదా? తాళంచెవి ఉపయోగించే విధి-మనస్సుతో తెలుసుకోవటం మరియు అంగీకరించటం. కేవలం నోటి ద్వారా అనటం ద్వారా తాళంచెవి ఉన్నా కానీ ఉపయోగించటం

Created by Universal Document Converter